# పరిపక్వతగల మనస్సాక్షి పనిచేయు విధానం

## (The Function of Mature Conscience)

**లేఖన భాగం:** 1 కొరింథీ. 8:1-12.

## ఉపోద్ఘాతం

2వ భాగం, నాలుగవ పాఠంలో -1వ కొరింథీ పత్రికలో ఉన్న ఆలోచన నుండి ఆలోచనకు అనే చర్యను గూర్చి విశాల దృష్టి తెలియజేయబడింది. నాలుగవ అధ్యాయం, తర్వాత ఈ పాఠం కొరకైన లేఖన భాగం వరకు ఉన్న పౌలు యొక్క ఆలోచన నుండి ఆలోచనకు వెళ్లే మరింత వివరమైన అభిప్రాయం క్రింద ఉంది. ఇది గ్రంథకర్త తన స్వంత రచనా శైలిలో వెంబడించిన ఆలోచనా సరళియైయున్నది. మనం అంశం నుండి అంశానికి వెళ్లగలము, కాని ఊరకనే ఒక సంక్షిప్త వర్ణనను తయారు చేయడం కంటే మరింత శ్రేష్టమైన దానిని చేయాలని కోరుతున్నాం. ఈ సందర్భంలో పౌలు తన పత్రిక గుండా చదివేవారిని కదిలించటానికి అతడు వాడిన కొన్ని పరివర్తన పదాల్ని లేదా వాక్యాలను మనం గమనిస్తాం. గ్రంథకర్త పరిచయం చేసే అంశాలకు సంబంధించి అతని ఆలోచనా చర్యను గూర్చి మనం ఆలోచిస్తాము.

1. గమనిక 4:20: మీలో కొందరు ఉప్పొంగుచున్నారు. ఇది మనకు ఒక మార్పు చెందే వాక్యంగా ఉండవచ్చు. అతడు వారు ఉప్పొంగే విషయాన్ని గూర్చి తాను చెప్పబోయే సంగతిని ఉదహరించటానికి ఐదవ అధ్యాయంలోగల కథను ఎన్నుకుని యుంటాడు. వారు తమ సహవాసంలో తన తండ్రి భార్యను ఉంచుకొన్న ఒకని గూర్చి అతిశయించుచున్నారు. మనం నేర్చుకున్న సూత్రం, రొట్టెలో పులిసిన పిండి అనే దానిని బట్టి ఉదహరించబడింది. సంఘము తనను తాను క్రమశిక్షణలో పెట్టుకోవాలి.
2. గమనిక 5:13: "మీరు లోపటివారికి తీర్పు తీర్చువారు." 6:1-11లో పౌలు సంఘంలో ఉన్న ఒక విభిన్న బలహీనతను ఎంచుకుని ఈ సూత్రాన్ని అన్వయించాడు. "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా?" మరియు "మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధ పరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (6:9-11) అనే వాక్యాలతో పౌలు ఈ సందర్భాన్ని ముగించాడు.
3. 6:12-20లో "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" అని చెప్పిన తర్వాత, పౌలు క్రైస్తవులకు లైంగిక దుర్నీతి ఎందుకు చేయదగినది కాదో దానిని గూర్చిన ఆత్మీయ వివరాలను చెప్పడానికి వెళ్లాడు. అతడు లైంగిక దుర్నీతిని గూర్చి గతంలో ఒక పత్రిక వ్రాసానని చెప్పిన చోట, ఐదో అధ్యాయంలో ఒక వాస్తవ సందర్భం ఉండెను (5:9). ఇది ఒక క్రైస్తవుని శరీరానికి హానికరమైన పాపం. అతడు లేక ఆమె తమ శరీరాన్ని ప్రభువును సేవించటం కోసం తప్పక వాడాలి.
4. 7:1-40. లైంగిక సంబంధం కొరకైన ఒక స్వాభావిక అవసరతను క్రైస్తవులు కలిగి యుండుటవలన, పౌలు చాకచక్యంగా "వివాహం చేసుకోకపోవుట పురుషునికి మేలు" అని అతడు విచారించిన విషయం వైపు తిరిగాడు. గత పాఠాలలో అతని జవాబు అవును మరియు కాదు అని ఎలా వుండెనో మనం అర్థం చేసుకున్నాం. స్త్రీ గాని పురుషుడు గాని ఈ బలమైన స్వాభావిక అక్కరను అణచివేసి మళ్లించినట్లయితే, జవాబు -అవును. స్త్రీ లేక పురుషుడు గనుక "కామతప్తులయితే" జవాబు -కాదు. వృద్ధిచెందుతున్న సంస్కృతిలో అన్యుల నీతిసూత్రాలు జారత్వమును అంగీకరించినప్పటికి, మరియు ఒక వ్యక్తి తన తండ్రి భార్యను ఉంచుకొన్నప్పటికి -ఇందువలన లింగ భేదం గల ఒక భాగస్వామిని వివాహం చేసుకో అని చెప్పవలసిన అవసరం పౌలుకు లేదు.
5. 8:1-11:1. పౌలు తన "ఆలోచనల సరళి"లో ఉన్న మనస్సాక్షి, విగ్రహారాధన మరియు క్రైస్తవ స్వాతంత్ర్యమును గూర్చిన అంశాలను పరిచయం చేశాడు.
   - ఎ. గమనిక 9:1: "నేను స్వతంత్రుడను కానా? 9:1-27లో ఉన్న అలంకారిక ప్రశ్నల పొడవాటి వరుసను గమనించండి. క్రొత్త నిబంధనలో సంఘానికి జీవ నియమాన్ని గూర్చి బోధించబడింది. అతడు 6:12లో ఒక ప్రక్కన చర్యలను గురించి మాట్లాడుచూ, మరలా 10:23లో విగ్రహారాధన గూర్చి మాట్లాడుచూ, అతడు వారికి జీవ నియమాన్ని జ్ఞాపకం చేసాడు. విగ్రహాలతో మరియు వాటికి అర్పించబడిన వాటి విషయమై అతడు వ్యవహరిస్తున్న సమయంలోనే "క్రైస్తవ స్వాతంత్ర్యత"ను గూర్చిన అంశం కొరకు పని చేశాడు. వాస్తవానికి, అతడు మానవులలో ఉన్న లైంగిక సంబంధాల బలమైన అక్కరను గూర్చి సంఘానికి సూచిస్తున్న సమయంలోనే స్వాతంత్ర్యమును పరిచయం చేసాడు. 7:22, 32, 39 చూడండి.
   - బి. 10:1: "సహోదరులారా, యీ సంగతి మీకు తెలియకుండుట నా కిష్టము లేదు. అదేదనగా, మన పితరులందరు మేఘము క్రింద నుండిరి. వారందరును సముద్రములో నడచిపోయిరి." **లైంగిక దుర్నీతి మరియు విగ్రహారాధనతో** ఇశ్రాయేలీయులకు కలిగిన సమస్యను గూర్చి పౌలు సంఘానికి జ్ఞాపకం చేస్తున్నాడు (10:1-13). "దొంగ అపొస్తలులైన" వారు బహుశా యూదులేనని మనం జ్ఞాపకం చేసుకోవడానికి ఇది ఒక "ఎర్రజెండా" కావచ్చును (2 కొరింథీ. 11:12-22).

సి. 10:14: ప్రభువురాత్రి భోజనం అనేది క్రీస్తు రక్తములోను మరియు క్రీస్తు శరీరములోను పాలుపంచుకొనుట. "మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగనేరరు" (1 కొరింథీ. 10:21). ఇది మనల్ని ఎనిమిదో అధ్యాయంలో ఈ పాఠం యొక్క వాక్య భాగానికి వెనక్కి తీసుకుని వెళ్ళు ప్రకటన.

డి. 10:23-11:2లో అంశం ఇంకా "మనస్సాక్షి"ని గూర్చినదే. అయినను, ప్రభువు రాత్రి భోజన సహవాసంలోను మరియు క్రైస్తవ స్వాతంత్ర్యంలోను చర్చ జరుప బడింది. నూతన నిబంధనలో మనకు జీవనియమం ఉన్నది కాబట్టి క్రైస్తవులు ఈ స్వాతంత్ర్యాన్ని ఆనందిస్తారు.

ఇ. 10:31లో "సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి" అనే వాక్యం 11:3-16లో అతని లేక ఆమె శిరస్సైయున్న వానిని మహిమపరచునట్లు దేవుని బిడ్డల మార్గాన్ని తెలియజేయటానికి ఇది పౌలు యొక్క మార్పు చెందు వాక్యమైయుండవచ్చు.

6. "మీకు ఈ యాజ్ఞను ఇచ్చుచు మిమ్మును మెచ్చుకొనను" అనేది సంఘంలో మరొక వాస్తవ సంఘటనను ఉపయోగించుట ద్వారా ప్రభువు రాత్రి భోజనమును గూర్చిన అంశాన్ని మరలా ప్రారంభిస్తుంది. 11:17-34 చూడండి. "నేను వచ్చినప్పుడు మిగిలిన సంగతులను క్రమ పరతును" అనే దానితో పౌలు 5-11 అధ్యాయాలలో ఉన్న సారాంశాన్ని ముగించాడు. 1-4 అధ్యాయాలలో వారు అతిశయించుచున్న సంగతి 5 మరియు 6 అధ్యాయాలలో ముగించబడి నట్లు కనబడుతుంది. అదే సమయంలో పౌలు ఏది ప్రయోజనకరమైనదో తెలియజేయటానికి లైంగిక జారత్వము మరియు స్వాతంత్ర్యము అనే అంశాన్ని పరిచయం చేసాడు. "అన్నిటియందు స్వాతంత్ర్యము కలదు" అనేది ఒకరిని ఒకరు ప్రేమించునట్లు క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని ఇచ్చే జీవ నియమమైయున్నది.

## పాఠం

*మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. ఒకడు తనకేమైనను తెలియునని కొనియుంటే, తాను తెలిసికొనవలసినట్లు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాడు. ఒకడు దేవుని ప్రేమించిన యెడల అతడు దేవునికి ఎరుకైనవాడే. 1 కొరింథీ. 8:1-3.*

పౌలు జంట ఉపోద్ఘాతాల మధ్య ఈ ప్రకటనలను తెలియజేసాడు; ఒకటి, "విగ్రహములకు బలిగా అర్పించినవాటి విషయము," రెండవది, "ఒకడు దేవుని ప్రేమించిన యెడల అతడు దేవునికి ఎరుకైనవాడే." "జ్ఞానము ఉప్పొంగజేయును" అని సంఘానికి గుర్తు చేయడమనేది "అతిశయించుట"తో వారికున్న సమస్యను గూర్చి వారి జ్ఞాపకాన్ని పదును పెట్టడానికి ఉద్దేశించబడి యుండవచ్చును. ఇది సంఘంలో విభనకు కారణంగా ఉండెను. "క్రీస్తునందు"న్న బలహీన సహోదరుని యొక్క **మనస్సాక్షిని** గాయపరుస్తున్నానని "తెలిసిన" స్థితిలో ఒక సహోదరుడ్ని ఉంచటానికి ప్రేమ అవసరం. ఈ నిత్య జీవ నాణ్యత 1 కొరింథీ పత్రిక, పదమూడో అధ్యాయంలో పూర్తిగా వివరించబడింది. నేను వ్రాసిన **రోమా పత్రిక** అనే మరో పుస్తకంలో 5వ భాగం, ఏడవ పాఠాన్ని చూడండి.

ఒక పత్రికను చదివే సమయంలో మనం అన్వయించాలనుకుంటున్న ఒక ప్రామాణిక సూత్రం ఏమిటంటే గ్రహీతలకేమి తెలుసో దానిని మనం తెలుసుకోవడమే. మానవ మనస్సాక్షి కొరింథీ పత్రికలలో తొమ్మిది సార్లు ప్రస్తావించబడింది, అయినా మన ఇతర సామర్థ్యాలైన -మన మనస్సు, హృదయం మరియు శరీరం అనే వాటికి సంబంధించి ఈ ఏకైక మానవ సామర్థ్యం ఎలా పని చేస్తుందో తెలిపే ఏ ఇతర వివరణా లేదు. అయితే పౌలు అకయకు వచ్చి మొదటి పద్దెనిమిది నెలలు ప్రకటించి బోధించిన సమయంలో మనస్సాక్షి యొక్క పనితీరును గూర్చి చక్కగా వివరించాడనేది సుస్పష్టం. వారి మనస్సాక్షులు ఎలా పనిచేస్తాయో వారికి తెలుసు. ఈ పత్రికను సరిగా వ్యాఖ్యానించటానికి వారికేమి తెలుసో మనం తప్పక తెలుసుకోవాలి.

మనస్సాక్షి అనే పదానికి తర్జుమా చేయబడిన గ్రీకు పదం **-సనెయ్‌డెసిస్** (సన్-తో మరియు ఓయిడా -తెలుసుకోవడానికి). ఈ రెండు పదాల కలయిక అర్థమేమిటంటే "ఒకనిలో ఉన్న సహజ్ఞానం -మనస్సాక్షి వలన ఒకని ప్రవర్తనకు ఇవ్వబడిన సాక్ష్యం, దేవుని చిత్తం మన జీవితాలను పరిపాలించడానికి రూపొందించబడినట్లున్న సాధనం." The Expanded Vine's Expository Dictionary of New Testament Words (ది ఎక్స్‌పాండెడ్ వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వార్డ్స్). లోకంలోని ప్రజలు ప్రతి రోజు తమ మనస్సాక్షులలో అపరాధంతో తప్పక జీవించాలి. కొందరు తమ ప్రవర్తన ద్వారా అపరాధులైనందుకు ఇతరులను నిందిస్తారు. ఇతరులు ఆల్కహాల్ సేవిస్తారు మరియు మత్తుపదార్థాలను వాడతారు. కొంత మంది పూర్తిగా శుష్కించిపోయే వరకు తమ హృదయాలను కఠినపరచుకుంటారు (1 తిమోతి 4:2; ఎఫెసీ. 4:17-19).

పరిపక్వత గల ప్రతి వ్యక్తి తన సొంత మనసాక్షి ద్వారా పని చేస్తున్న పాపముల అపరాధం నుండి తన హృదయాన్ని కాపాడుకోవడానికి ఏదో ఒకటి చేస్తాడు (రోమా 2:14, 15). మనం దేవుని కుమారుని సారుప్యంలోనికి అభివృద్ధియగుచుండగా అపరాధములేని మనస్సాక్షిని క్రైస్తవులమైన మనం కలిగియుండు నిమిత్తం దేవుడు తన అద్వితీయ కుమారుడైన, యేసుక్రీస్తును సిలువపై మరణించటానికి పంపాడు (హెబ్రీ. 9:14). ఇది తప్ప హృదయం నుండి అపరాధాన్ని తీసివేసే ఏ ఇతర యాగము లేదు. మరియు సిలువయందు విశ్వాసమున్న చోట మాత్రమే ఇది శుద్ధి చేస్తుంది (హెబ్రీ. 10:1-3). పరిపక్వత చెందిన వ్యక్తుల మనసాక్షులలో ఉండి దోషమును

తీసివేయుటకు మరొక బలి లేదు. సిలువపై విశ్వాసం ఉన్నచోట, ఉన్నప్పుడు మాత్రమే శుద్ధి జరుగుతుంది. అపరాధం ప్రజల నుండి వ్యక్తిగత మహిమను దొంగిలించుటవలన ప్రజలందరూ మహిమ కొరకు చాలా బలమైన అవసరతను కలిగియుండుటవలన, అపరాధం తప్పక తొలగించ బడాలి. మానవాళి కొరకైన దేవుని క్రొత్త నిబంధన ఈ వాగ్దానాన్ని కలిగియుంటుంది, "పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను" (హెబ్రీ. 8:12). ఎప్పుడైతే ఒక వ్యక్తి యేసు రక్తమునందు చేయబడిన దేవుని నిబంధనయందు విశ్వాసముంచి ఆ ఉపదేశ క్రమానికి విధేయత చూపడం జరుగుతుందో, అప్పుడు అతడు లేక ఆమె అపరాధ రహిత మనస్సాక్షిని ఆనందిస్తారు (మత్తయి 26:28; రోమా 6:17, 18). దోషారోపణగల ప్రజలు దేవుని వినలేరు, చూడలేరు (యోహాను 3:17-21).




అయినను, మనం నమ్మేది చెడు అని మనం సంతోషంగా ఎన్నుకొన్నప్పుడు, ఒకని మనస్సాక్షి ఇంకా అపరాధి అవుతుంది. మనం మంచి మరియు చెడు అని నమ్మే వాటితో కలిసియున్న మన స్వంత మనస్సాక్షి ఒక కోర్టు రూము సందర్భం వలె పనిచేస్తుంది. ప్రతి పరిపక్వతచెందిన వ్యక్తిలో దేవుడు ఏర్పరచిన ఈ మానవ సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. మన మనస్సులో, హృదయంలో మరియు మనస్సాక్షిలో జరిగే కోర్టు రూము సందర్భాన్ని అర్థం చేసుకోవడానికి దయచేసి మరలా రోమా 2:4, 15ను జాగ్రత్తగా అధ్యయనం చేయండి. ఇతర లేఖనాలలో మనస్సాక్షి ఎలా వివరించబడిందో ఈ క్రింద ఉన్నది:

ఆదాము, హవ్వలు నిబంధనను అతిక్రమించినందువలన మానవాళికి ఏం జరిగిందో అర్థం చేసుకుంటే మన మనస్సాక్షి పనిచేసే విధానాన్ని అర్థం చేసుకోవడం జరుగుతుంది. మనం మంచి చెడ్డల తెలివిని పొందియున్నాము. "ఒక్క మనుష్యుని నుండి ఆయన ప్రతి జాతి మనుష్యుని చేసెను" గనుక పరిపక్వతచెందిన ప్రజలందరూ పైన చెప్పబడిన మనస్సాక్షి పనిచేసే విధానాన్ని అనుభవిస్తారు (అపొ. కార్య. 17:26; 1 కొరింథీ. 15:48). మన మనస్సులలోని జ్ఞాపక విభాగంలో మంచి చెడ్డలను గూర్చిన మన జాబితాలను నిల్వ చేసుకోవడం మన చిన్నతనం నుండే ప్రారంభించాం. మన జాబితాలు వాస్తవాన్ని దృష్టించుట కొరకు విలువైన ఉదాహరణలుగా మారతాయి. వాస్తవికతను దృష్టించడానికి మన విలువైన ఉదాహరణల నుండి మన దృక్పథాలు వృద్ధి చెందుతాయి. మన ప్రవర్తన అనేది మన దృక్పథాలకు ఆకారమిచ్చిన మన ఉద్రేక వైఖరుల ఫలితమైయున్నది -దృక్పథాలు అంటే మనం వాస్తవికతను దృష్టించి చూసే అద్దాలుగా ఉన్నాయి. అలాగే మన జాబితాలు మన మనస్సాక్షుల పని నిమిత్తమైన భద్రపర్చబడే సమాచారంగా కూడా మారతాయి. మనం ఏది మంచిదో లేదా ఏది చెడ్డదో అని నమ్ము వాటితో మన ప్రవర్తనను సరిపోల్చటానికి ఇలా జరుగుతుంది. మనం ఏది మంచిది అని నమ్ముతున్నామో ఒకవేళ మన ప్రవర్తన దానితో సరిపోకపోతే మనల్ని మనం ఒప్పింప చేసుకుంటాము. మనలో ప్రతిఒక్కరూ మన మనస్సాక్షి పనిచేసే విధానాన్ని బట్టి మనల్ని మనం అపరాధులముగా చెప్పుకుంటాం. ఇది లోపల జరిగే పని.

కాబట్టి, వీధులు కలిసే కూడలి వద్ద సరిగా పనిచేసే ట్రాఫిక్ సిగ్నల్‌తో మన మనస్సాక్షిని సరిపోల్చుకోగలం. మన మనస్సాక్షి స్థితి శుద్ధమైనదిగాను మంచిదిగాను ఉంటే, మనం ముందుకు వెళ్లటానికి గ్రీన్ లైట్‌ను పొందుతాము. మనం మంచిదని నమ్మేదానితో మన నెరవేర్చాలనుకొన్న ప్రవర్తన సరిపోవుటవలన ఇది జరుగుతుంది. మనం "మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులు"నైయుండనప్పుడు అది మనకు రెడ్ లైట్‌ను చూపిస్తుంది (రోమా 16:19). మనం "చెడ్డదాని నసహ్యించు కొని మంచిదానిని హత్తుకొని" యుండనంత వరకూ మనం "మేలు

చేత కీడును" జయించలేము (రోమా 12:9, 21). పరిపక్వతచెందిన క్రైస్తవులు "మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు" (హెబ్రీ. 5:14). పరిపక్వత లేని క్రైస్తవులు బలహీన మనస్సాక్షిని కలిగియుండవచ్చును; అంటే, వారు తమ మంచి చెడ్డల జాబితాలను దేవుని వాక్యంతో పూర్తిగా సరిచేసుకోలేదు. వారు మంచిని చెడు అని పిలువవచ్చు. ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో దీనిని గూర్చే పౌలు మాట్లాడుచుండెను.

"మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను" (1 కొరింథీ. 8:6). "లోకమందు విగ్రహము వట్టిదని" మనకు తెలుసు (1 కొరింథీ. 8:4). అయినను, ఈ రీతిగా విగ్రహాలను దృష్టించే ఈ క్రొత్త విధానంతో సరిపడని ఒక క్రైస్తవుడు కొరింథీ సంఘంలో ఉండెను. అతడు లేక ఆమె బలహీన మనస్సాక్షిని కలిగియుండెను (1 కొరింథీ. 8:7). "విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము" అని పౌలు ఈ ఆలోచనలను ఎనిమిదో అధ్యాయంలో పొందుపరచి నప్పటికిని అతని పాఠం క్రీస్తు శరీరమందున్న ప్రేమ మరియు స్వాతంత్ర్యమును గూర్చినది. జ్ఞానంగల సహోదరుడు, విగ్రహాలయంలో తినటాన్ని చూచిన బలహీన మనస్సాక్షిగల తోటి సభ్యుడు అతనితో కలవడానికి ధైర్యముతెచ్చుకొన్నప్పుడు, అతడెలా ప్రవర్తిస్తాడు (8:10)? ధైర్యము తెచ్చుకోవడమంటే బలహీన సభ్యుడు తానింకా తప్పు అని దేనిని గూర్చి తలస్తున్నాడో దానిని చేయటానికి బలం పొందటం లేదా ప్రోత్సహించ బడటమే. ఒకవేళ అతడు విగ్రహాలకు అర్పించిన ఆహారాన్ని తింటే అది అతని మనస్సాక్షిని అపవిత్రపరుస్తుంది (8:7).

"అన్నిటియందు స్వాతంత్ర్యమున్నది" గనుక పరిపక్వతచెందిన ఒక క్రైస్తవుడు తినాలని నిర్ణయించుకొనకముందు మనం మరొక వాక్యాన్ని వినాలని కోరుతున్నాం "ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుటవలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగు చున్నారు" (8:11). మనం పౌలు 1 కొరింథీ. 10:29లో చెప్పినట్లుగా భావిస్తాం. "వేరొకని మనస్సాక్షిని బట్టి నా స్వాతంత్ర్య విషయములో తీర్పు తీర్చబడనేల?" దీనికి జవాబు ఏమిటంటే "అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు" (1 కొరింథీ. 10:23). 13వ అధ్యాయంలో మనం నేర్చుకొనే ప్రేమ గుణాన్ని ఈ విషయమునొద్దనే మనం అన్వయిస్తాం. మన సొంత స్వాతంత్ర్యాన్ని ప్రక్కన పెట్టుట వలన మన బలహీన సహోదరుడ్ని ప్రేమించటమే మన స్వాతంత్ర్యము. "తినకపోవుట" అనే ఎంపిక ఇరు పక్షాల వారికి మరియు క్రీస్తు శరీరానికి చేయదగినది. ఈ ప్రత్యేక సందర్భాలలో మన సొంత స్వాతంత్ర్యాన్ని ప్రక్కన పెట్టడం అంటే, నా సహోదరుడు పూర్తిగా తెలుసుకున్నవాడు కాకపోయినప్పటికినీ నేను నా సహోదరుని మనస్సాక్షికి లోబడతాను. నేను దీనిని అతని మరియు నా మనస్సాక్షి నిమిత్తం చేస్తాను (1 కొరింథీ. 10:25-27).

క్రైస్తవులు మనస్సాక్షులు పనిచేసే విధానానికి సంబంధించి అవిశ్వాసులతో ఎలా జీవించాలో తెలిపే వాక్యము క్రింద ఉన్నది.

> *అవిశ్వాసులలో ఒకడు మిమ్మును విందునకు పిలిచినపుడు వెళ్లుటకు మీకు మనస్సుండిన యెడల మీకు వడ్డించినది ఏదో దానిని గూర్చి మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక తినుడి. అయితే ఎవడైనను మీతో -ఇది బలి అర్పింపబడినదని చెప్పిన యెడల అట్లు తెలిపిన వాని నిమిత్తమును మనస్సాక్షి నిమిత్తమును తినకుడి. మనస్సాక్షి నిమిత్తమనగా నీ సొంత మనస్సాక్షి నిమిత్తము కాదు ఎదుటివాని మనస్సాక్షి నిమిత్తమే యీలాగు చెప్పుచున్నాను. ఎందుకనగా వేరొకని మనస్సాక్షిని బట్టి నా స్వాతంత్ర్య విషయములో తీర్పు తీర్చబడనేల?* 1 కొరింథీ. 10:7-29.
>
> *ఇక నేను చెప్పునదేమి? విగ్రహార్పితములో ఏమైన ఉన్నదనియైనను విగ్రహములలో ఏమైన ఉన్నదనియైనను చెప్పెదనా; లేదు గాని, అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే అర్పించుచున్నారని చెప్పుచున్నాను. మీరు దయ్యములతో పాలి వారవుట నాకిష్టము లేదు.*
> 1 కొరింథీ. 10:9, 20.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మనం పద్య భాగాన్ని వరుస వెంబడి వరుసను చదువుతాం. మనం కథల్ని వృత్తాంతం వెంబడి వృత్తాంతమును చదువుతాం. అయితే మనం పత్రికల్ని ఎలా చదువుతాం?
2. 1 కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలో **తరచుగా వాడబడిన పదా**న్ని తెలియ జేయండి, మన వాక్య భాగంలో "జ్ఞానము ఉప్పొంగజేయును" అనే మాటను బట్టి పౌలు ఆ పదాన్ని కలుపుతూ ఉండి ఉండవచ్చు.
3. జీవ నియమ సూత్రమైన "ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును" అనేది ఈ పాఠం యొక్క వాక్య భాగంలోని సందర్భానికి ఎలా పనిచేస్తుంది?
4. 1 కొరింథీ పత్రికలోని ఎనిమిదవ అధ్యాయాన్ని మనం సరిగా చదవగలగటానికి ముందుగా మన మనస్సాక్షి పనిచేసే విధానాన్ని మనలో ప్రతి ఒక్కరూ స్పష్టంగా అర్థం చేసుకోవాల్సిన అవసరమేమిటి?
5. ఆదాము, హవ్వలు మంచి చెడ్డల తెలివిని పొందిన తర్వాత, మన మనస్సాక్షి యొక్క విలువ ఏమైయున్నది?
6. ఒక మంచి మరియు పవిత్రమైన మనస్సాక్షిని కలిగియుండటం ఎందుకని ప్రాముఖ్యమైనది?
7. మనస్సాక్షి పనిచేసే విధానాన్ని క్రైస్తవులు ఎలా బలపరుస్తారు?

8. లోకంలో పరిపక్వతచెందిన ప్రజలు వారు భావించే అపరాధమును గూర్చి తరచుగా వారేమి చేస్తారు?
9. ఒకవేళ దేవుడు చేసింది గనుక ఆయన జరిగించకపోయినట్లయితే మనకుండే అపరాధాన్ని గూర్చి ఆయన ఏమి చేస్తాడు?
10. ఎందుకని ఒక క్రైస్తవుడు మరొక సభ్యుని మనస్సాక్షిని పట్టించుకునేవాడై యుండాలి?
11. మీ మనస్సాక్షి పనిచేసే విధానాన్ని వివరించండి.
12. ఒక విగ్రహానికి అర్పించబడిన ఆహారాన్ని క్రైస్తవుడు ఎప్పుడు **తినడు?**